# కథాకేళి

ఆ అమ్మాయిని చూడగానే అనిపించింది యుగంధర్‌కి తను పెళ్లంటూ చేసుకుంటే అలాంటి అమ్మాయినే చేసుకోవాలని. మరీ సన్నం కాదు. మరీ లావు కాదు. గుండ్రటి మొహం. కోలకళ్లు. నల్లటి వత్తయిన జుట్టు.

ఆ అమ్మాయితో పరిచయం చేసుకోవాలనిపించింది. ధైర్యం చేసి సరాసరి ఆమె దగ్గిరికి వెళ్లాడు ఆ రోజు సాయంత్రం పార్క్‌లో కనబడగానే.

"నా పేరు యుగంధర్" చెప్పాడు.

"నా పేరు రాజశ్రీ" చెప్పిందా

వ్వనిడతాడు.

రాజశ్రీ చిన్నగా నవ్వి చెప్పింది యుగంధర్‌తో.

"దీని మాటలుఇలా వుంటాయి. గడుగ్గాయి."

చీకటిపడేదాకా యుగంధర్ రాజశ్రీ దగ్గరే వున్నాడు. తర్వాత వాళ్లింటి దాకా తోడు వెళ్లాడు. ఆ తర్వాత దాదాపు రోజూ రాజశ్రీని పార్కులో కలుస్తూనే వున్నాడు. ఇద్దరూ ఎన్నో కబుర్లు చెప్పుకోసాగారు, రాజశ్రీ చెల్లెలు

చేసుకుంటాను" అని ఆమెకి అంతదాకా ఎవరూ చెప్పలేదు. అదే మొదటిసారి.కాబట్టి ఎంతో థ్రిల్‌గా కూడా ఫీలైంది.

యుగంధర్ రాజశ్రీని తన ఇంటికి ఆహ్వానించాడు. ఆ అమ్మాయిని తన తలిదండ్రులకి పరిచయం చేశాడు. నెలం కాలం సెలవుల్లో ఇద్దరూ ఇంకాస్త దగ్గరయ్యారు. చేతులు పట్టుకుని పార్కులోకి రావడం, ఇద్దరూ కలిసి సినిమాలకి వెళ్లడం, ఇద్దరే సాయంత్రాలు మేడమీద,కూర్చుని కబుర్లు చెప్పుకోవడం. అది యుగంధర్

"మేం వెళ్లిపోతున్నాం" చెప్పింది వెక్కుతూ.

"ఎక్కడికి?" అడిగాడు.

"ఢిల్లీ. మా నాన్నకి అక్కడికి బదిలీ అయిందిట."

"అరెరె! పద."

ఇద్దరూ బయటికి నడిచారు. మరో వారంలో రాజశ్రీ నాన్నగారు తమ సామాను రైల్వేలో బుక్ చేశారు. రాజశ్రీతో చెప్పాడు యుగంధర్ స్టేషన్‌కి బయలుదేరే ముందు ఓ కాగితం చేతిలో వుంచి "ఇది నా ఎడ్రస్. ఉత్తరాలు రాసుకుందాం. వెళ్లగానే మీ ఎడ్రస్ రాయి."

యుగంధర్ తలిదండ్రులు కూడా స్టేషన్‌కి వచ్చారు రాజశ్రీకి, ఆమె



అమ్మాయి చిన్నగా నవ్వి.

"ఈ కాలనీకి కొత్తా!" అడిగాడు యుగంధర్.

"అవును. మా నాన్నగారు రైల్వేలో పని చేస్తారు. ఈ వూరు బదిలీ అయింది. ఇది నా చెల్లెలు. రోజూ సాయంత్రం పార్క్‌కి తీసుకురమ్మని ఒకటే గొడవ. తెగ అల్లరి చేస్తుంది" అయిదేళ్ల తన చెల్లెలిని పరిచయం చేస్తూ చెప్పింది రాజశ్రీ.

యుగంధర్ వంక చూస్తూ చెప్పింది రాజశ్రీ చెల్లెలు "నేనేం గొడవ చెయ్యను. అక్కయ్యే గొడవ చేస్తుంది. పాలు స్టవ్ మీద పెట్టి పొంగి పోయే దాకా చూస్తుంటుంది. అమ్మ తిడుతుంది. బియ్యం ఏరితే రాళ్లు అలాగే వుంటాయి.

జారుడు బండ ఎక్కి జారుతుంటే పచ్చగడ్డిలో కూర్చుని.

ఓ రోజు యుగంధర్ తన మనస్సులోని విషయం చెప్పాడు రాజశ్రీతో.

కాసేపు ఆశ్చర్యంగా చూసింది అతని వంక. "నా చదువు పూర్తవాలిగా" చెప్పింది.

"మీ అమ్మ, నాన్న ఏమంటారు?" అడిగాడు.

"ఏమో? వాళ్లు చదువు అయేదాకా ఆగాలంటారు."

యుగంధర్‌కి ఆ తర్వాత రాజశ్రీ ఇంకాస్త దగ్గరైంది. "నిన్ను పెళ్లి

జీవితంలో ఎంతో సంతోషకరమైన నెలవి. తమ పెళ్లయ్యాక ఎంత మంది పిల్లలు కావాలో, వాళ్ల పేర్లేమిటో కూడా మాట్లాడి నిర్ణయించుకున్నారు ఆ ఇద్దరు ప్రేమికులు.

రాజశ్రీ యుగంధర్ క్లాస్ రూంలోకి వచ్చి అతన్ని క్లాసులోంచి బయటకి తీసుకెళ్లింది. ఆమె మొహంలోని విషాదాన్ని పసికట్టాడు యుగంధర్.

"ఏమైంది?" అడిగాడు.

క్షణంలో రాజశ్రీ కళ్లనిండా నీళ్లు. వెక్కి వెక్కి ఏడవ సాగింది.

"ఏమైంది? చెప్పు?" ఆదుర్దాగా అడిగాడు.

తల్లిదండ్రులకి వీడ్కోలు ఇవ్వడానికి. రైలు కదలబోతూండగా యుగంధర్‌కి కూడా ఏడుపు వచ్చేసింది. అతను ఏడవడం చూసి రాజశ్రీ తల్లి ఆశ్చర్యపోయింది. వెంటనే ఆవిడ మోకాళ్ల మీద కూర్చుని యుగంధర్ కళ్లు తుడుస్తూ చెప్పింది.

"ఏడవకు. క్వార్టర్లీ సెలవులకి మా వూరు వద్దువుగానిలే."

"హాఫ్ టిక్కెట్టేగా. పంపిస్తాం" చెప్పారు ఎనిమిదేళ్ల యుగంధర్ తండ్రి ఆరేళ్ల రాజశ్రీ తల్లితో.

రైలు కదిలాక యుగంధర్ తలిదండ్రుల చేతులు పట్టుకుని బయటకు దారి తీశాడు.

మల్లాది వెంకటకృష్ణమూర్తి